

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


## కంచికామకోటి పీఠాదిపతులను ఆశీర్వాదం



**బుచ్చి మార్చి 19 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి సన్నిధిలో కుంభాబిషేకం నిర్వహించుటకు శ్రీశ్రీశ్రీ కంచికామకోటి పీఠాదిపతి విజయేంద్రసరస్వతీ స్వామి వారిని తేది నిర్ణయించే విషయమై జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు దంపతులు ,అర్చకులు స్వామిజీని దర్శించుకున్నారు. రాజమండ్రి సమీపంలోని దేవరపల్లి గ్రామం నందుకు శంకరమఠంను శ్రీశ్రీశ్రీ కంచికామకోటి పీఠాదిపతులు విజేయంద్ర సరస్వతీ రాగా ఆదివారం స్వామీజిని కలిశారు.ఈకార్యక్రమంలో కంచికామకోటి పీఠం శ్రీకార్యం తదితరులున్నారు.

## శ్రీ అంకమ్మతల్లి ఆలయ నిర్మాణం కొరకు పివిఆర్ భారీ విరాళం



**కందుకూరు,మార్చి19,ప్రభాతవార్త** కందుకూరు గ్రామదేవత,ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున: నిర్మాణం శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కమీటీ పర్యవేక్షణలో శరవేగంగా,ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతుంది.భక్తులు తమవంతు విరాళాలు ఆలయ పున:నిర్మాణానికి అందజేస్తు న్నారు.ఆదివారం సూర్యబార్ అండ్ రెస్టారెంట్ అధినేత,ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు తన మనవడు సుమిత్ ఆర్యన్ పుట్టినరోజు సందర్భంగా పిడికిటి సూర్యకుమార్,రష్మిత కుమారుడు సుమిత్ ఆర్యన్ 1,01,116రూ,సువర్ణ యంత్రానికి 5,816 విరాళంగా అందజేశారు.పి.రాజేష్ చంద్ర,ధర్మపత్ని లలిత కుమార్తె నిషిరా 5,816రే,డాక్టర్ పిడికిటిలావణ్య 5,816రూ,పిడికిటి సామ్రాజ్యం 5,816రూ డిఎస్పీ కండే శ్రీనివాసరావు చేతులమీదుగా ఆలయ కమిటీసభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణ కమిటీపిడికిటి వెంకటేశ్వరుల వారి కుటుంబసభ్యులు అమ్మవారికి పెద్దమొత్తంలో విరాళాన్ని అందజేసిన సందర్భంగావారికి వారి కుటుంబసభ్యులు అమ్మవారి ఆశీస్సులు ఉంటాయన్నారు. నిర్మాణ కమిటీ సభ్యులు మాదాల మాల్యాద్రి,ఆవుల మాధవరావు పాల్గొన్నారు.

## అమంచర్ల అభివృద్ధికి కృషి



**నెల్లూరు సిటీ,మార్చి19,ప్రభాతవార్త** అమంచర్ల ప్రాంత అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఎంపీ నెల్లూరు రూరల్ వైసిపి ఇన్‌చార్జ్ ఆదాలప్రభాకర్‌రెడ్డి తెలిపారు.అధిక సంఖ్యలో అమంచర్ల అభిమాను లు,కార్యకర్తలు ఎంపీ అదాలను మినీ బైపాస్ రోడ్డులోని ఆయన నివాసంలో మర్యాదపూర ్వకంగా కలిశారు.ఎంపీని గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీఆదాల మాట్లాడుతూ అమంచర్ల ప్రాంతానికి తనకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం ఉందన్నారు.అమంచర్ల వాసులుతో మంచి సంబంధాలు ఉన్నాయని,తనకు సంఘీ భావం తెలిపినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో ఆ ప్రాంత అభివృద్ధికి ఆనం విజ యకుమార్‌రెడ్డి సమన్వయంతో కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి,వెంకటేశ్వర్లు నాయుడు,మాజీ సర్పంచ్ రత్తయ్య,మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటశేషాద్రి మోడరన్ రైస్‌మిల్లు సీజ్

### 1500 బియ్యపు బస్తాలు పట్టివేత...6ఎ కేసు నమోదు



**కావలి మార్చి 19 ప్రభాతవార్త** కావలి పట్టణ పాతవూరు వెంగయ్యగారిపాలెం రోడ్డులోని వెంకటశేషాద్రి మోడరన్ రైసుమిల్లుపై సివిల్ సప్లయ్‌స్, రెవెన్యూ అధికారులు ఆదివారం రాత్రి ఆకస్మికదాడులు నిర్వహించారు. రేషన్ రూపాయి బియ్యం బస్తాల లోడ్‌లతో లారీలు వచ్చాయన్న సమాచారాన్ని అందు కుని సివిల్ సప్లయ్‌స్ నెల్లూరు జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్, కావలి తహశీల్దారు మాధవరెడ్డి, సియస్‌డిటి పొనుగోటి వెంకట్రామిరెడ్డిలు దాడులు చేశారు. అయితే ఈ దాడుల సమయంలో మిల్లులోని ఖానాలో బియ్యం, మిల్లు ఆవరణంలో బియ్యపు బస్తాలలోడులారీ, ఖాళీ లారీలను ఈ అధికారులు గుర్తించారు. దాదాపు 1500ల బస్తాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ మిల్లును సీజ్‌చేసి 6ఎ కేసు నమోదు చేస్తున్నట్లు సివిల్ సప్లయ్‌స్ జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. అయితే రేషన్‌బియ్యమా.. కాదా.. అన్న విషయాలు ప్రస్తుతం చెప్పలేమని సోమవారం వెల్లడిస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే ఈ రైసుమిల్లు విషయంలో కొంతసేపు హైడ్రామా నడిచింది. ఈ మిల్లు వైసిపి నేతలకు సంబంధించిందన్న ప్రచారం నేపథ్యంలో జరిగిన ఈ దాడులలో అధికారులు కొంతమంది మొహంచాటేసేందుకు ప్రయత్నించారన్న ప్రచారం సాగింది. మీడియా రంగప్రవేశంతో అధికారులు సర్దుకోవాల్సి వచ్చింది. అంతేకాకుండా ఈ రైసుమిల్లు సమాచారమిచ్చింది కూడా ఆ పార్టీకి చెందిన నేతలేనన్న ప్రచారం తీవ్రసంచలనం సృష్టించింది. అయితే అధికారులు రకరకాల ఒత్తిడులకు తలొగ్గి రేషన్‌బియ్యం కాస్తా మామూలు బియ్యంగా మారుస్తారా అన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## సిమెంటు, స్టీల్ వ్యాపారి, వైసిపి నేత రాజారమేష్ పరార్

### అయిదారు కోట్లరూపాయలకు కుచ్చుటోపీ

### లబోదిబోమంటున్న అప్పులిచ్చినోళ్లు

**కావలి మార్చి 19 ప్రభాతవార్త** కావలి పట్టణం అయిదులాంతర్ల సెంటర్‌లోని సోమనాథ్ స్టీల్స్ వ్యాపారి, వైసిపి నేత రాజా రమేష్ బాకీదారులకు కుచ్చుటోపీపెట్టి పరారయిన ఉదంతం కావలి పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకివచ్చి తీవ్రసంచలనం సృష్టించింది. దాదాపు ఆరేడుకోట్ల రూపాయల పైచిలుకు అప్పిచ్చినవారికి కుచ్చుటోపీ పెట్టి వ్యాపారి రాజారమేష్ పరారయ్యారు. బాకీదారులకు ఐపి నోటీసులు పంపినట్లుకూడా తెలుస్తుంది. మద్దూరుపాడులో నివసిస్తున్న ఈ వ్యాపారి కుటుంబంతో సహా పరారయ్యారు. బాకీదారులు లబోదిబోమంటున్నారు. కొంతమంది వ్యక్తులు ఆయన షాపు తాళాలు పగులగొట్టినట్లుకూడా ప్రచారం సాగుతుంది. ఇటీవల కాలంలో కావలిలో కొంతమంది శక్తికి మించి అప్పులుచేసి ఉడాయించడంతో వ్యాపారస్తులు, ఫైనాన్స్ వ్యాపారస్తులు,చీటీల వ్యాపారస్తులు లబోదిబో మంటున్నారు.

## అకాల వర్షంతో రైతన్నకు నష్టం



వింజమూరు,మార్చి19ప్రభాత వార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన కురిసిన అకాల వర్షా నికి రైతన్నలు నష్టాన్ని చవిచూశారు. ఇప్పుడే చేతికవచ్చిన పంట వర్షంతో నష్ట పోయింది. మిర్చిపంట కోత కోసిన రైతులు పంట తడిసిపోవడంతో నష్టపోయారు. పండిన వరిపంట వర్షానికి తడిసిపోయిందని రైతులు వాపోతున్నారు. తడిసిన పంటను ఆరబెట్టుకునేందుకు రైతన్నలు పడుతున్న కష్టాలు కన్నీటిని తెప్పిస్తున్నాయి. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ఎర్రచందనం డంప్‌కు అడ్డాగా కావలి !

### కావలిపై కన్నేసిన ఎర్రచందనం స్మగ్లర్‌లు !!

### ఎర్రచందనం దుంగలు పట్టివేతతో ఉలిక్కిపడ్డ కావలి !!!



**కావలి మార్చి19 ప్రభాతవార్త** ఎర్రచందనం స్మగ్లర్లు కావలిపై కన్నేశారు. అక్రమరవాణా నిల్వల డంప్‌కు కావలిని అడ్డాగా మార్చుకున్నారు. ఎర్రచందనం ఆనవాళ్లులేని కావలి ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను అక్రమంగా నిల్వచేయడం, ఫారెస్టు శాఖ టాస్క్‌ఫోర్సు పోలీసు బృందం చేపట్టిన ఆకస్మికదాడుల్లో పట్టుబడడంతో ఒక్కసారిగా కావలి ఉలిక్కిపడినట్లయ్యింది. కావలి చరిత్రలో ఇప్పటివరకు ఎర్రచందనం దుంగలు అక్రమంగా తరలించి నిల్వలు చేసిన దాఖలాలులేవు. ఈ నెల 18వ తేదీ తెల్లవారుజామున కావలి మున్సిపాలిటి పరిధిలోని మద్దూరుపాడు ఇండస్ట్రియల్ ఏరియాలో రైసుమిల్లుల సముదాయ ప్రాంతంలోని ఓ గోడౌన్‌లో 75లక్షల రూపాయలు విలువ గల్గిన 28 ఎర్రచందనం దుంగలను టాస్క్‌ఫోర్సు బృందం ఆకస్మిక దాడులు నిర్వహించి పట్టుకుంది. ఈ వార్త దావాలనంలా వ్యాపించడంతో కావలి ప్రజలు అవాక్కయ్యారు. ఖంగుతిన్నారు.

### తిరుపతి నుండి కావలికి వచ్చిన ఎర్రచందనం దుం గల లారీ....

తిరుపతి, వెంకటగిరి, రాపూరు, ఆత్మ కూరు, సోమశిల, బద్వేలు, తదితర ప్రాంతాలలో ఎర్రచందనం అడవులు ఉన్నాయి. తరచుగా ఫారెస్టుశాఖ కళ్లుగప్పి స్మగ్లర్లు ఎర్రచందనం దుంగలను అక్రమంగా రవాణా చేయడం తెలిసిందే. అయితే కావలి చుట్టుపక్కల ఎర్రచందనం వాసనలులేవు. ఎర్రచందనపు అడవులు లేవు. ఇటువంటి పరిస్థితులలో తిరుపతి నుంచి ఎర్రచందనం దుంగలను అక్రమంగా లారీలో తీసుకువచ్చి కావలి మ ద్దూరుపాడు గోడౌన్‌లో పెట్టడంతో కావలిపై స్మగ్లర్లు కన్నుపడిందన్న ప్రచారం సాగింది. ఎర్రచందనం దుంగలను కావలిలో చట్టవిరుద్ధంగా నిల్వలుపెట్టి సరైన ధర వస్తే తరలించేందుకు సిద్ధంగా స్మగ్లర్లు కావలిని అడ్డాగా చేసుకుంటున్నట్లుకూడా ప్రచారం సాగుతుంది. తిరుపతి, తదితర ప్రాంతాల నుంచి వివిధ శాఖల అధికారుల, చెక్‌పోస్ట్‌ల కళ్లుగప్పి ఎర్ర చందనం దుంగలు కావలికి తరలించారంటే ఆయా శాఖల అధికారుల పనితీరుపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. టాస్క్‌ఫోర్స్ బృందం కావలిలో దాడు లు నిర్వహించి దుంగలతోపాటు ముగ్గురిని అరెస్టు చేశారు. మరో ముగ్గురు పరారయినట్లు, వారిని త్వరలోనే పట్టుకుంటామని సాక్షాత్తు టాస్క్‌ఫోర్స్ అధికారులు వెల్లడించడం తెలిసిందే.

### పట్టుబడ్డ స్మగ్లర్లు నెల్లూరు, బద్వేలు, ఏర్పేడు, రైల్వేకోడూరు ప్రాంతాలవారు...

కావలి ఉత్తరశివారులోని ఓ గోడౌన్‌లో పట్టుబడ్డ ఎర్రచందనం డంప్‌కు సంబంధించి టాస్క్‌ఫోర్స్ అధికారులు ముగ్గురిని అరెస్టుచేశారు. అరెస్టు అయినవారిలో నెల్లూరు పట్టణానికి చెందిన గల్లా ఉదయభాస్కర్, బద్వేలుకు చెందిన అబ్బుభాస్కర్, బాలాయపల్లికి చెందిన రియాజ్‌లు ఉన్నారు. ఏర్పేడుకు చెందిన మణి, సుధాకర్, రైల్వేకోడూరుకు చెందిన దశరథనాయుడులు పరారీలో ఉన్నట్లు టాస్స్‌ఫోర్స్ అధికారులు చెబుతున్నారు. కావలికి ఏమాత్రం సంబంధంలేని ఈ వ్యక్తులు కావలిని ఎర్రచందనానికి అడ్డాగా మార్చారంటే వీరితో ఈ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తులు చేతులు కలిపి అక్రమ ఎర్రచందనం వ్యాపారానికి పాల్పడి ఉం టారన్న అనుమానాలు కావలిని పట్టి పీడిస్తున్నాయి.

### గంజాయి... సింగిల్‌నెంబర్ లాటరీ... క్రికెట్ బెట్టింగ్... నేడు ఎర్రచందనం...

కావలి ప్రాంతంలోగంజాయి,సింగిల్ నెంబర్ లాటరీ , క్రికెట్ బెట్టింగ్‌లు రాజ్యమేలుతున్న తరు ణంలో కొత్తగా ఎర్రచందనం అక్రమ రవాణాకు కా వలి కేంద్రంగా మారడంతో అసాంఘిక కార్యక్ర మాలకు అడ్డాగా ఏర్పడడంతో ప్రజలు తల్లడిల్లిపోతు న్నారు. అసాంఘిక కార్యకలాపాలపై వివిధ శాఖల ఉన్నతాధికారులు ఉక్కుపాదం మోపి కావలిని ప్రశాంతతకు నిలయంగా మార్చాలని కావలి ప్రజలు కోరుతున్నారు.

# గాలీవాన నష్టం,,రైతన్నను ఆదుకోకుంటే కష్టం.



**కలిగిరి,మార్చి19, ప్రభాతవార్త;** అనుకోని గాలి వానకు రైతు కుదేలైనాడు. ఆరుకాలం కష్టపడి రైతు పండించిన పంట తడిసి ముద్దైంది. అన్నిఅప్పులతో కళ్లముందు తడిసిన పంటను చూసుకొని రైతు ఆదుకునేవారికోసం దీనంగా ఎదురు చూస్తున్నా రు. వివరాలలోకి వెళ్తే గతరెండురోజులపాటు కలిగిరి మండలంలో ఎడతెరిపిలేకుండా వర్షాలు కురిసి నాయి. ఆదివారానికి వానలు ఆగినా శనివారం సాయంత్రం వచ్చిన పెనుగాలులు పంటలను, ఉద్యానవన తోటలను,ఇళ్లపైకప్పులను భీబత్స ము చేశాయి. దీనితో రైతు చేసేదిలేక దీనంగా చూస్తున్నాడు. ఆరుకాలం కష్టపడి అప్పులు చేసి మరీ పండించిన వరి, మిరప, పత్తిపంటలు,మామిడ,బత్తాయితోటలు నిన్న వచ్చిన గాలివానకు అపారంగా దెబ్బతినాయి.పాల్లాలో గ్రామాలో విద్యుత్ స్థంబాలు గాలులదాటికి నేలకొరిగాయి.ఆరపోసుకున్న పంట వానలకు తడిసిపోయింది.దీనితో కలిగిరి మండలంలో గాలివానకు లక్షలాదిరూపాయలు నష్టం వాట్లింది.కలిగిరి మండలంలోనిఅనంతపురం, శిద్దనకొండూరు,లక్ష్మీపురం,పరికోట,కుమ్మరకొండూరు,పెద్దకొండూరు ప్రాంతాలలో గాలివాన బీబత్సాన్ని సృష్టించింది.దీనివల్ల ఒక్క విధ్యుత్ సంస్థకే రు.20 లక్షలకు పైగా నష్టంవాటెల్లినట్లు అధికారులు అంచనాలు వేస్తున్నారు.ఇక అగ్రికల్చర్, ఆర్టీకల్చర్ పంటలు అపార నష్టాన్ని మిగిల్చాయి.దీనితో ఆదివారం, రెవిన్యూ, వ్యవసాయ,ఉద్యానవన అధికారులు దెబ్బతిన్న ప్రాంతాలలో తిరిగి పంటనష్టాన్ని అంచనాలు వేసే కార్యక్రమంలో ఉన్నారు.రైతులు కల్లాలో ఆరబోసుకున్న వడ్లు, మిర్చి నీళ్లలో ముద్దయినాయి.చేతికి వచ్చేసమయంలో పత్తిపంట పూర్తిగా దెబ్బతింది. దీనితో పైగ్రామాలలో లక్షలాదిరూపాయలు నష్టంవాటెల్లగా అనంతపురంలో శనివారం పిడుగు పడి పందిళ్లపల్లి శ్రీవిద్యమహిళకూడా మృతిచెందింది .అదేగ్రామంలో ఇళ్లపైరేకులు ఎగిరి పోయికుటుంబ సభ్యులు నిరిశ్రయులైనారు.విషయం తెలుసుకున్న రాష్ట్రపోలీస్ కార్పొరేషన్‌చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి,వైసిపి నాయకులతో కలిసి దెబ్బతిన్నరప్రాంతాలలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. సందర్బంగా రైతులు అధైర్యపడవద్దని జరిగిన నష్టాని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిరైతులను ఆదుకొనేందుకు తప్పక కృషి చేసానన్నారు.విధ్యుత్‌శాఖ అధికారులు ప్రభాతవార్తతో మాట్లాడుతూ శనివారం వచ్చిన గాలివానకు విద్యుత్ సంస్తకు సుమారు. 20లక్షలకుపైగా నష్టంవాటెల్లినట్లు తెలిపారు.వివిధ గ్రాయాలలో 32 ట్రాన్స్ పార్మర్లు,120 విద్యుత్ స్తంబాలు పడిపోయినట్లు తెలిపారు. వీటన్నినిటీ వీలైంత త్వరగా తెచ్చి రైతులకు కరెంట్ సమస్య రాకుండా చేస్తామన్నారు.





# మన సంస్కృతి సంప్రదాలయాలకు ప్రతిబింబం ఉగాది







**నెల్లూరు సిటీ,మార్చి19,ప్రభాతవార్త** ప్రపంచ తెలుగు సమాఖ్య,నెల్లూరు ప్రాంతీయ కమిటీ నిర్వహణలో నెల్లూరు కనుపర్తిపాడు విపిఆర్ కన్వెషన్‌సెంటర్‌లో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎంపీ నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు,ప్రపంచ తెలుగు సమాఖ్య ఉపాధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కలెక్టర్ చక్రధర్‌బాబు,ప్రపంచ తెలుగు సమాఖ్యఅధ్యక్షులు ఇందిరాదత్ తదితరులు ముఖ్యఅతిధులుగా హాజరైయ్యారు.తొలుత సురభి గాయత్రి శిష్య బృందంప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను అలరించింది.అనంతరం కె.ఎస్.రాఘవాచార్యులచే శోభకృత్‌నామసంవత్సరం పంచాంగ పఠనం,తెలుగు భాషా వైభవం(సాహిత్య రూపకం)ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎంపీవేమిరెడ్డి మాట్లాడుతూ అధునిక సమాజంలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికీ మన సంస్కృతి సంప్రదాయాలనుప్రతిబింబించే పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.భవిష్యత్ తరాలకు తెలుగు భాష పండుగల పట్ల అభిరుచిని కలిగించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలనా న్నరు.ఎన్నో ఏళ్లుగా ప్రపంచ తెలుగుసమాఖ్య ఆధ్వర్యంలో ఉగాది ఉగాది వేడుకలను అనవాయితీగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇంతటి బృహత్తరకార్యక్రమాన్ని ప్రోత్స హించిన భాషాభిమానులకు సాహిత్యాభిలాషులకు కళాపోషకులకు ధన్యవాదాలు తెలిపారు.చక్కటి నృత్య సాహిత్య రూపక ప్రదర్శనలు చేసిన కళాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,ఎన్.బలరామయ్యనాయుడు,పి.విసాంఘ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ నాయకులు పాదయాత్ర




**కలువాయి మార్చి 19 ప్రభాతవార్త:**మాదిగ రిజరే్వషన్ పోరాట సమితి ,ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు మందా పెంచలయ్యమాదిగ ఆద్వర్యంలో కలువాయి నుండి నెల్లూరుకి ఆదివారం పాదయాత్ర నిర్వహించారు.ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణకు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తు రెండో వ విడత మాదిగల సంగ్రామ పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా అంబేద్కర్ బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్‌చల్లా మనిషా, ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జి గొల్లపల్లి శ్రీనివాసులు,ఎంవిఎప్ మండలాద్యక్షులు సిహెచ్ నరసయ్య,గొంగటి అనంతయ్య,ఎంఆర్‌పిఎస్ మండలాద్యక్షులు దండు బార్గవ్,దండు వినోద్,తదితరులు పాల్గోన్నారు.

## తాటిచెట్టును బైకు టీ కున్న ఘటనలోకానిస్టేబుల్ మృతి



**కలువాయి మార్చి 19 ప్రభాతవార్త:** సోమశిల పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ ఎస్ చంద్రశేఖర్‌రాజు మండల పరిధిలోని తోటపల్లి క్రాస్‌రోడ్డు వద్ద శనివారం రాత్రి తాటిచెట్టు బైకు డీకొనడంతో మృతి చెందాడు.విధి నిర్వహణ కోసం నెల్లూరు నుండి సోమశిల పోలీస్‌స్టేషన్‌కు వస్తుండగా బైకు తాటిచెట్టును డీకొనడంతో తీవ్ర గాయాలపాలైన ఆయనను వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మద్యలో మృతి చెందాడు.గతంలో కలువాయిలో విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌రాజు అందరికి సుపరిచితుడు కావడంతో జరిగిన ఈ ఘోర సంఘటనకు కలువాయి పోలీస్ సిబ్బందితోపాటు గ్రామలోని పలువురు విచారం వ్యక్తం చేశారు.

## బిజెపి రాష్ట్ర ఓబిసి నేత పసుపులేటిని సత్కరించిన నేతలు



**కావలి మార్చి19 ప్రభాతవార్త:** బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాద్యక్షులు పసుపులేటి సుధాకర్‌ను పలువురు నేతలు దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. నెల్లూరులోని బిజెపి కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో పాల్గొన్న సుధాకర్‌ను ఈ నేతలు కలిసి సత్కరించారు. కావలి నియోజకవర్గానికి చెందిన పసుపులేటి సుధాకర్‌ను ఈ నేతలు కలిసి చర్చించారు.

## వైసిపి ప్రాధమిక సభ్యతానికి రాజీనామా



**నెల్లూరు సిటీ,మార్చి19,ప్రభాతవార్త:**వైసిపి నెల్లూరు నగర మహిళా విభాగం అధ్యక్షురాలు శోభారాణి తన పదవికి వైసీపీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.ఇందుకు సంబంధించి లిఖితపూర్వక ప్రకటన విడుదల చేశారు.

## కానిస్టేబుల్ మృతదేహానికి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ



**నెల్లూరు క్రైమ్,మార్చి19,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎస్. చంద్రశేఖర్‌రాజు(హెచ్ సి2370) అకాల మరణానికి చింతిస్తూ వారి నివాసానికి వెళ్లి జిల్లా ఎస్పీ విజయరావు ఆదివారం ఘన నివాళులు అర్పించారు.చంద్రశేఖర్‌రాజుకుటుంబానికి పోలీశాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.1998వ బ్యాచ్‌కి చెందిన కానిస్టేబుల్ చంద్రశేఖర్‌రాజు ప్రస్తుతం సోమశిల పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్నారు.భార్య జయలక్ష్మి,ఇద్దరు కుమారులను పరామర్శించి అంత్యక్రియలకు 50వేల రూపాయలు తక్షణమే అందజేశారు.పోలీస్ అధికారులు అక్కడే ఉండి ఏర్పాట్లు చేయాలని ,అలాగే పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని అదేశాలు జారీ చేశారు.

## టిప్పర్‌తో వీరంగం సృష్టించిన డ్రైవర్ అదుపులోకి తీసుకున్న పోలీసులు




**సంగం మార్చి 19 ప్రభాతవార్త:**పొదలకూరు మండలం అయ్యగారిపాళెం,తాటిపర్తి వద్ద టిప్పర్‌తో వీరంగం సృష్టిస్తు రోడ్డు ప్రమాదాలు చేసి తప్పించుకున్న డ్రైవర్‌ను సమాచారం అందిన వెంటనే సంగం ఎస్ఐ నాగార్జునరెడ్డి అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల్ని చూసిన డ్రైవర్ టిప్పర్‌ని ఆపి వేసి కనిగిరి ప్రధాన కాలువలో దూకి చాలా దూరం ఈదుకుంటు వెళ్లాడు. పోలీసులు గజ ఈతగాళ్లతో వెంబండించి ఎట్టికేలకు అతనిని అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్‌ని పొదలకూరు పోలీసులకు అప్పగించారు.



# ప్రజల బాధలే నేటి ఈ ఫలితాలు




**నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం** జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి యువత, పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజలను ఎన్నో బాధలకు గురి చేశాడని, ఆ బాధలను తట్టుకోలేక అన్ని వర్గాల వారు ఏకమై టీడీపీని గెలిపించారని, అందుకు నిదర్శనం, నేటి ఈ ఎమ్మెల్సీ ఫలితాలేనని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్‌లు ఆరోపించారు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సజ్జల.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మీరు పొత్తులు పెట్టుకున్నారని, మేము సింగల్‌గా వస్తామన్నాడని, అయితే టీడీపీ పొత్తు కావాలనే అందరు మాతో కలిసి పోటీ చేసి మా పార్టీని గెలిపించుకునేందుకే ఏకమైనారన్నారు. గతంలో ఎన్‌డీఎ చైర్మన్‌గా కూడా చంద్రబాబునాయుడు పొత్తుల కలియికతోనే ఎన్నో ప్రభుత్వాలు నడిచాయని గుర్తు చేశారు. ఈ దేశాన్ని దశాబ్ధాలుగా పరిపాలించింది, యుపీఎఫ్, యునైటెడ్ ఫ్రంట్, నేషనల్ ఫ్రంట్, ఎన్‌డీఎ ఇటువంటి ఫ్రంట్‌లు పదిపార్టీలు కూటమిలు పరిపాలించాయని వారు గుర్తుచేశారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి కూడా పలు పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడన్నారు. నేను ఒక్కడినే ఉండాలా ప్రతిపక్షానికి ఒక్క సీటు కూడా గెలవకూడదు అని అనుకుంటే అసలు అభివృద్ధి అనేదే జరగదన్నారు. ప్రతిపక్షం ఉంటేనే ప్రజాస్వామ్యం అనేది ఉంటుందన్నారు. జగన్ వస్తే చెట్లు కొట్టేయాల, పరదాలు కడుతూ ఒక నియంతలాగా పరిపాలన సాగించాలనుకుంటే దాని ఫలితం ఇలాగే ఉంటుందని హెచ్చరించారు. చైనా, ఇరాన్, ఇరాక్‌లు చూస్తే ఎన్నికలు పెట్టుకుని కూడా డిక్టేటర్ రూల్ చెయ్యాలనుకుంటే ఇలాగే ఉంటుందన్నారు. రెండు నియోజకవర్గాల్లో 27పైచిలుకు ఓట్లు వచ్చాయన్నారు. కడప, ఉత్తరాంధ్ర, పశ్చిమ రాయలసీమలలో రూ.40కోట్లు పంచారు, తాము ఏమీ ఖర్చు చేయకుండానే గెలిపొందామంటే దాని ప్రజల్లో మాపై ఉన్న నమ్మకమేనన్నారు. అరాచక పరిపాలనకి ఏపీలో తెరతీసి ఏవరి మీద పడితే వారి మీద కేసులు నమోదు చేశారు. సుమారు 20వేల ఓట్లు ఇన్‌వ్యాలీడ్‌గా పోయాయంటే, అది మీరు 6, 8 తరగతులు చదివే వాళ్ళ దొంగ ఓట్లను చేర్పించడంతోనే ఇన్‌వ్యాలీడ్ ఓట్లు అయ్యాయన్నారు. శనివారం ముత్తుకూరు పోలీసుస్టేషన్‌లో బూత్‌లో టీడీపీ వాళ్ళని పక్కకి తోసేసి, వైసీపీ వాళ్ళని పక్కన పెట్టుకుని దౌర్జన్యాలకు పాల్పడడమే కాకుండా టీడీపీ నాయకులపై నాన్‌బెయిల్‌బుల్ కేసులను సీఐ నమోదు చేశాడని మండిపడ్డారు. మానేత చంద్రబాబు నాయుడు ఒకటే చెప్పాడని, వైసీపీ నాయకులు, రౌడీలు, అధికారులు, పోలీసులు ఏవరవైనా సరే టీడీపీ కార్యకర్తలు, నాయకులుపై దాడులకు పాల్పడిన వారిని వదిలేదే లేదని ఆయన చెప్పారని గుర్తుచేశారు. రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు టీడీపీ గెలుపుకు ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనమని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. టీడీపీ రానున్న ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తాదని, 155 సీట్లు తక్కువ కాకుండా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఏ పార్టీ కలిసి వచ్చిన కలుపుకుని ముందుకు సాగి అధికారాన్ని చేజిక్కించుకుంటామన్నారు. ఇలాంటి దుర్మార్గాలు, దాడులు, అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వైసీపీ పార్టీని అధికారంలోకి దించాలంటే అందరూ ఏకమై పోరాడాలని జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ కూడా చెప్పారని వారు గుర్తుచేశారు. రాష్ట్రం 10లక్షల కోట్లు అప్పు చేసిన ఘనుడు జగన్ అని అన్నారు. మీ బిడ్డ అంటూ బస్‌చార్జీ, పెళ్ళికానుక, విద్యుత్‌చార్జీ, నిత్యావసర వస్తువుల ధరలు సైతం పెంచి మీ బిడ్డని చెప్పుకుంటావని విమర్శించారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రధాన కారణమైన కార్యకర్తలు, నాయకులు పేరుపేరున వారు ధన్యవాదాలు తెలుపుతూ ఇది తమ గెలుపు కాదని ఇది ప్రజలందరి గెలుపన్నారు. ఈ సమావేశంలో చేజర్ల .వెంకటేశ్వర్లురెడ్డి, సాబిర్‌ఖాన్, దొడ్డపనేని. రాజానాయుడు, మన్నెం.పెంచలనాయుడు, కనపర్తి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# చెస్ విజేతలకు బహుమతి ప్రధానం



**కోవూరు మార్చి 19 ప్రభాతవార్త** కోవూరు శ్రీచైతన్య టెక్నో స్కూల్ నందు ఎస్‌పిఎస్‌ఆర్ జిల్లా అసోసియేషన్ ఆద్వర్యంలో ఓపెన్‌టీం మహిళల టీం చదరంగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఆయా కేటగిరులలో మొదట ఐదుస్థానాలలో నిలిచనటువంటి చదరంగం క్రీడాకారులు త్వరలో జరగబోయే రా ష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున ప్రాతినిద్యంవహించనున్నారు. ఈపోటీలలో గెలు పొందిన క్రీడాకారులకు స్కూల్ ఫ్రిన్సిపల్ హనుమంతరావు, డీన్ పెంచలబాబు, సీనియర్ క్రీడాకారులు చోడా వెంకటేశ్వరరావు, చేతులు మీదుగా బహుమతి ప్రధానం చేశారు. కార్యదర్శి పి మస్తాన్ బాబు పర్యవేక్షించారు. టోర్నమెంట్ ఆర్బి టర్లుగా సూరం వంశీ కృష్ణా పర్యవేక్షకుడుగా వేముల ప్రదీప్ వ్యవహారించారు విజేతలుగా సీనియర్ ఓపెన్ విభాగం నుండి షేక్ సమద్-నెల్లూరు,మితిలేష్ నె ల్లూరు, గౌతమ్ అశోక్ నెల్లూరు,రామ్‌లిఖిత్‌మఖం నెల్లూరు,గొట్టేటి హిమతేజస్వనీబుచ్చిరెడ్డిపాళెం, మ హిళా విభాగం నుండి గొడ్డేటి హిమతేజస్విని బు చ్చిరెడ్డిపాలెం, ప్రద్యుమ్న లక్ష్మీవేముల-కొత్తవం గల్లు, ఆత్మకూరు డింపుల్ శ్రియ-నెల్లూరు, మునగ సుధీక్ష నెల్లూరు, కంట అలేఖ్య బుచ్చిరెడ్డిపాళెం అని వారు తెలిపారు.

# తెరపివ్వని వర్షం



















## వైకాపా యువ నాయకుడి వివాహ వేడుకల్లో 'మెట్టుకూరు'



**వింజమూరు, మార్చి19ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని తక్కెళ్ళపాడుకు చెందిన వైఎస్ఆర్‌సిపి సోషల్‌మీడియా కో-కన్వీనర్, యువ నాయకుడు ఎనిమిరెడ్డి కొండలరావ్ వివాహ వేడుకలకు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మాజీ కన్వీనర్ పల్లాల కొండారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు తాటిచెట్ల కాలేషా, నందిగుంట సర్పంచ్ ఖాజారెడ్డి, మెట్టుకూరు నిరంజన్‌రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆధార్ ప్రత్యేక డ్రైవ్



**వింజమూరు, మార్చి19ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిధిలోని అన్ని సచివాలయాల్లో సోమవారం నుండి ఆధార్ ప్రత్యే క డ్రైవ్ నిర్వహి స్తారని ఎంపిడిఓ ప్రసన్నకుమారి తెలిపారు. సోమ వారం వింజమూ రు-1,2 సచి వాలయాలు, 21న శంఖవరం, వింజమూరు-5సచివాలయం, 27న బుక్కాపురం, ఆరవీట కిస్తీపురం, చాకలికొ ండ, జనార్ధనపురం, 28న వింజమూరు -3సచివాలయం, ఊటుకూరు, రావిపాడు, 29న వింజమూరు-4వసచివాలయం, నందిగుంట గ్రామ సచివాలయాల్లో ఆధార్ చేర్పులు, మార్పులకు , కొత్త ఆధార్ నమోదుకు, వేలిముద్రలు, డాక్యుమెంట్ అప్‌డేట్, ఆధార్‌కు ఫోన్‌నెంబర్ అనుసంధానం చేస్తా రన్నారు. ఆధార్‌సూపర్‌వైజర్ షేక్ అబ్దుల్‌బాషా, నాగేశ్వరరావ్ పర్యవేక్షణలో ఈకార్యక్రమం నిర్వహిస్తారన్నారు.

## సహృదయదాత కాకర్లకు యుటిఎఫ్ సన్మానం



**వింజమూరు, మార్చి19ప్రభాతవార్త:** మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరంతరం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ట్రస్ట్ ద్వారా పలువురికి ఆర్థిక సాయమందిస్తున్న సహృదయనేత కాకర్లచారిటబుల్‌ట్రస్ట్ ఛైర్మెన్‌ను ఆదివారం వింజమూరులో జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ శాఖ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా యుటిఎఫ్ నాయకులు బాబురెడ్డి మాట్లాడుతూ సేవా పరమావధిగా కాకర్ల ట్రస్ట్ ఛైర్మెన్ ఈప్రాంతంలో అందిస్తున్న సేవలు ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు .ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నిర్వహిస్తున్న పలు యూనియన్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్‌టెస్ట్‌లకు విరివిగా విరాళాలు అందిస్తూ, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ , విద్యార్థులకు క్రీడా పరికరాలను అందిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరివాడిగా ట్రస్ట్ ఛైర్మెన్ నిలవడం శుభపరిణామమన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చెంచలబాబు, ఆర్.శ్రీనివాసులురెడ్డి, పి.హరికుమార్, అచ్చయ్య, శేషుబాబు, కామాక్షయ్య, మధుబాబు, దారపనేని చినవెంగయ్య, దారపనేని పెదవెంగయ్య, బృంగి సుధాకర్‌రావ్, ఎం.వీరాంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాపూజి నగర్ కమ్యూనిటి సెంటర్‌లో మొక్కలు నాటినపలువురునేతలు



**కావలి మార్చి 19 ప్రభాతవార్త:** కావలి సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో బాపూజినగర్ కమ్యూనిటి సెంటర్ ప్రాంతంలో ఆదివారం సపోటా, మామిడి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర, ఉపాద్యక్షులు బుర్లా రఘుకుమార్‌రెడ్డి, డ్రైవింగ్‌స్కూల్ నిర్వాహకులు వియన్ రెడ్డి, మేథ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్‌బాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమం నిర్వహించామన్నారు.

## ఆర్.డి.ఒచే దెబ్బతిన్నపంట పరిశీలన



**బిట్రగుంట, మార్చి19, ప్రభాతవార్త:** బోగోలు మండలంలో ఆదివారం అల్లెమడుగు పంచాయతీలో ఆకాల వర్షానికి దెబ్బతిన్న వరిపంటను కావలి ఆర్.డి.ఒ శీనానాయక్, వ్యవసాయశాఖ ఎ.డి కన్నయ్యతో కలసి పరిశీలించారు. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు నష్టాన్ని త్వరితగతిన అంచనావేసి నివేదికను సిద్దంచేయాలని వ్యవసాయశాఖాదికారులను ఆయన ఆదేశించారు. ఆర్.బి.కెల ద్వారా దాన్యకొనుగోళ్ళను యుద్దప్రాతిపదికపై చేపట్టాలని సూసించారు. ఆయనవెంటతహసిల్‌దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయశాఖాధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆధార్ క్యాంపుల నిర్వహణ

**ఉలవపాడు, మార్చి19, ప్రభాతవార్త:** ఉలవపాడు మండలంలోని సచివాలయం3 నందు ఆధార్‌లోని ఫోటోలు, ఫోన్ నెంబర్ మార్పులు, చిన్న పిల్లలకుకొత్త ఆధార్‌లు, అడ్రస్ మార్పులు, ఆధార్ తీసుకుని 10సంవత్సరాల లోపు ఎటువంటి మార్పులు చేయించని వారుతప్పనిసరిగా ఆధార్ క్యాపులో చేయించుకోగలరు. మండలప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని మండల ఎంపీడీఓ యల్ చెంచమ్మ తెలియజేశారు.

# దెబ్బతిన్న విద్యుత్‌స్తంభాలకు యుద్దప్రాతిపదికపై మరమ్మత్తులు



**జలదంకి, మార్చి19, ప్రభాతవార్త:** జలదంకి మండలంలో గతరెండు రోజులనుంచి ఉరుములు, మెరుపులతో కూడుకున్న అకాల వర్షాలకు అస్యవ్యస్థమైన విద్యుత్‌ని ఆదివారం యుద్దప్రాతిపదికపై మరమ్మత్తులు చేపట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టారు .గతరెండు రోజులుగ కురిసిన అకాలవర్షాలవల్ల మండలంలోని గోపన్నపాళెం, అన్నవరం, దాసరిఅగ్రహారం, గట్టుపల్లి, చింతలపాళెం, తిమ్మసముద్రం, కేశవరం తదితరగ్రామాలలో 11కె.వి లైన్లు తెగిపోవడంతో అంధకారం నెలకొంది దీంతో విద్యుత్ ఉన్నతాది కారుల పర్యవేక్షణలో మండల ట్రాన్స్‌కో ఇన్‌చార్జ్ ఎ.ఇ చంద్రశేఖర్ నేలకొరిగిన విద్యుత్‌స్తంబాల స్తానంలో కొత్తస్తంబాలు ఏర్పాటుచేసి 8గ్రామాలలో గృహ అవసరాల నిమిత్తం యుద్దప్రాతిపదికపై సరఫరాను పునరుద్దరించారు. మరో ఒకటి, రెండు రోజులలో వాతావరణం అనుకూలిస్తే వ్యవసాయరంగానికకూడా విద్యుత్‌సరఫరాకు అంతరాయంలేకుండ మరమ్మత్తులు పూర్తిచేస్తామని ఎ.ఇ తెలిపారు. ఈసందర్బంగ మరమ్మత్తులలో పాల్గొన్న వైఎస్.ఆర్.సి జిల్లా నాయకుడు పాలవల్లి మాలకొండారెడ్డి మాట్లాడుతు మండలంలో విద్యుత్‌వ్యవస్త కొన్నిగ్రామాలలో చిన్నాభిన్నమైందని దానిని ఎం.ఎల్.ఎ మేకపాటిచంద్రశేఖరరెడ్డి ఆదేశాలమేరకు అదికారులు పునరుద్దరించారని, అలాగె రైతులు పండించిన పంట వీచిన గాలులకు నేలకువరిగి నష్టపోయారని కొన్నిచోట్ల ధాన్యం కూడా పూర్తిగ తడిసిపోవడంకూడా జరిగిందన్నారు. ఈవిషయంపై మండలంలోని ఆర్.బి.కెలను పంటనష్టం వివరాలు త్వరితగతిన సేకరించి అందజేయాలని ఎం.ఎల్.ఎ అధికారులను సిబ్బందిని ఆదేశించారన్నారు. రైతులను అన్నివిదాల ఆదుకునేందుకు వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దనరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి రైతులను ఆదుకుంటామని ఆయన బరోసాయిచ్చారన్నారు. రైతులు ఎవ్వరు అధైర్యపడవద్దని సూచించారు. వై.సి.పి నేతలు పాల్గొన్నారు.

# తడిసిన దాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**బిట్రగుంట, మార్చి19, ప్రభాతవార్త:** బోగోలు మండ లంలో గతరెండు రోజులనుంచి అకాల వర్షాలవల్ల మండంలలోని గ్రామాలలో తడిసిన ధాన్యాన్ని పూ ర్తిగ ప్రభుత్వమే కొనుగోలుచేయాలని మండల టి. డి.పి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు డిమాం డ్‌చేశారు. మండలంలో ఆదివారం టి.డి.పి నేతలతో కలసి తడిసినధాన్యంతోపాటు దెబ్బతిన్నపైర్లను కూడా ఆయన పరిశీలించారు. ప్రభుత్వం మండలం లోని ఆర్.బి.కెలను పూర్తిగ ప్రారంబించలేదని, ప్రారంబించినచోట సర్వర్‌స మ స్యతో కొనుగోళ్ళు జరగలేదన్నారు. దీంతో రైతులు తీవ్రంగ నష్టపోయే అవకాశం వుందని అధికారులు చర్యలు తీసుకొని తక్షణమే ఆదుకోవాలని డిమాం డ్‌చేశారు. ఆయనవెంట పార్టీనేతలు ఎల్ సుదీ .ర్‌బా బు, వై వెంకటేశ్వర్లు, నాటకరాణి శీనయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ వెలికితీతకు టాలెంట్‌టెస్ట్‌లు ఉపయోగం - కాకర్ల



**వింజమూరు, మార్చి19ప్రభాతవార్త:** విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు టాలెంట్‌టెస్ట్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి మెగా టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలుగా భావించి విదా ్యబుద్ధులు నేర్పడంతోపాటు భవిష్యత్తులో ఉన్నతశిఖరాలను చేరుకునేందుకు ప్రతిభాపా ఠవ పరిక్షలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యుటిఎఫ్ శాఖ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి మెగా టాలెంట్‌టెస్ట్‌లు నిర్వహించడం యుటిఎఫ్ నిబద్ధతకు నిదర్శనమన్నారు . ఎలాంటి లోపాలు లేకుండా నిజాయితీగా టాలెంట్‌టెస్ట్‌ను నిర్వహించి విద్యార్థుల్లో ని ప్రతిభను వెలికితీశారన్నారు .విద్యార్థులు టాలెంట్‌టెస్ట్‌కు అధికసంఖ్యలో హాజరుకావడం శుభపరిణామమన్నారు. పోటీ పరిక్షల్లో విజయాన్ని చేరుకోవాలని ప్రయత్నించడం ప్రతి విద్యార్థి కర్తవ్యమన్నారు. కాగా కొందరు మాత్రమే విజేతలుగా నిలుస్తారని, మిగిలినవారు నిరాశపడరాదని , భవిష్యత్తుకు పునాదిగా భావించాలన్నారు. ఈ పోటీ పరిక్షలు కొలబద్ధగా తీసుకొని ఏప్రిల్ 3నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరిక్షలకు సంసిద్ధం కావాలన్నారు. పరిక్షా సమయంలో వత్తిడికి గురికాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకోవాల న్నారు. వత్తిడి వలన మెదడు సరిగా పనిచేయకపోవడం , చదివినవి గుర్తురాకపోవడం తదితర పరిస్థితులు ఎదురవుతాయని కావున ఒత్తిడికి దూరంగా ఉండాలన్నారు. యుటిఎఫ్ నాయకులు బాబురెడ్డి మాటా ్లడుతూ యుటిఎఫ్ శాఖ ద్వారా ప్రతిసంవత్సరం ఈ టాలెంట్‌టెస్ట్‌ను నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు. వింజమూరు మండల శాఖ ఈ ఏడాది ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ టాలెంట్‌ను నిర్వహించారన్నారు. నిర్వహణకు స్థానిక కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కాకర్ల సురేష్ 50వేల రూపాయలను విరాళంగా అందజేశారు. వారికి విద్య పట్ల ఉన్న అభిమానాన్ని విద్యార్థులకు సహాయం చేయడంలో సుస్పష్టంగా కన్పిస్తుందన్నారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి స్థానిక బాలుర ఉన్నతపాఠశాలకు చెందిన ఎల్.గుణసాత్విక్‌రెడ్డి 96మార్కులతో నియోజకవర్గ స్థాయిలో ప్రధమస్థానం సాధించారు. రెండవ స్థానం గుండెమడకల ఉన్నతపాఠశాలకు చెందిన శరత్‌కుమార్ 95మార్కులతో, బాలుర ఉన్నతపాఠశాలకు చెందిన తులసిశ్రీరెడ్డి 3వ బహుమతిని సాధించారు. 4వ బహుమతిని ఎస్.కె.సాదియా , 5వ బహుమతి ఆర్. సంధ్య , 6వ బహుమతి లక్ష్మీజ్యోషిత, 7వ బహుమతి ఎస్.వి.సుధీర్, 8వ బహుమతి పెంచలనవీన్, 9వ బహుమతి వెంకటేష్, 10వ బహుమతి జితేంద్రసింగ్ పొందారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య, యుటిఎఫ్ నాయకులు చెంచలబాబు, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, బి.హరికుమార్, అచ్చయ్య, శేషుబాబు, వి.కామాక్షయ్య, మధుబాబు, దారపనేని చినవెంగయ్య, దారపనేని పెద వెంగ య్య, బృంగి సుధాకర్‌రావ్, ఎం.వీరాంజనేయులు, స్థానిక బాలుర ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



**మర్రిపాడు, మార్చి19ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలో అమలు జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మండలాధ్యక్షురాలు గంగవరపు లక్ష్మీదేవి శ్రీనివాసులునాయుడు కోరారు. మర్రిపాడుమండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక సమావేశ మందిరంలో మండలాధ్యక్షురాలి అధ్యక్షతన ఆదివారం జరిగింది .ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ , ఉపాధ్యాయ ఎన్నికల నిబంధనల మేరకు అభివృద్ధి పనులకు అంతరాయం ఏర్పడిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ పూర్తయినందున అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో జరిగే అభివృద్ధి పనులను పునఃప్రారంభించి పూర్తిచేయాలన్నారు. వేసవికాలం ప్రారంభమైనందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో విషజ్వరాలు, అంటువ్యాధులు ప్రబలుతున్నాయని వాటి నివారణకు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆమె మండల వైద్యశాఖలను కోరారు. ఇన్‌చార్జ్ ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనిచేయాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా సమర్థవంతంగా పనిచేయాలన్నారు .గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకు పోవాలన్నారు .ఏపిలగుంట ఎంపిటిసి సభ్యులు ఎం.హజరత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే వ్యక్తిగత రాయితీలను పూర్తిగా రద్దు చేయడం దారుణమన్నారు .వ్యవసాయ యాంత్రీకరణలో సబ్సిడీ లేనందువలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈసమావేశంలో మండలంలోని పలు శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సభముందుంచారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఆనందరావ్, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు , మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పవనన్న రావాలి... పాలన మారాలి రానున్న ఎన్నికల్లో జనసేనకు పట్టం కట్టాలి గడపగడపకు జనసేన ప్రచారం



**కావలి మార్చి 19 ప్రభాతవార్త:** పవనన్న రావాలి... పాలన మారాలి, రానున్న ఎన్నికల్లో జనసేనకు పట్టం కట్టాలంటూ జనసేన సీనియర్ నేత ఎంవి సిద్ధు పిలుపునిచ్చారు. కావలి రూరల్ మండలం సిరిపురంలో గడపగడపకు జనసేన కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఇంటింటికి జనసేన జెండాల రెపరెపల మధ్య జనసేన సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జనసేన నేత ఎంవి సిద్ధు మాట్లాడారు. కావలి నియోజకవర్గంలోని ప్రతి గడపకు జనసేనపార్టీ సిద్ధాంతాలను తీసుకువెళతామన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆలోచనల్ని ప్రజల్లోకి తీసుకువెళతామన్నారు. గడపగడపకు వెళ్లి జనసేన సిద్ధాంతాల కరపత్రాలను అందచేస్తున్నామన్నారు. రాష్ట్రం అంధకారంలో ఉందన్నారు. అవినీతి, అక్రమాలు దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. ప్రశ్నిస్తే తప్పుడుకేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. కేంద్రం విడుదల చేసే నిధులను రాత్రికి రాత్రే వైసిపి ప్రభుత్వం లాగేసుకుంటుందన్నారు. ఏ ఒక్క పంచాయితీలో కూడా అభివృద్ధి లేదన్నారు. రోడ్లు లేక వీధిదీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనంలోకి జనసేన వచ్చిందని ప్రజలెవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనసేనకు పట్టంగట్టి పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. జై జనసేన... జిందాబాద్ పవన్‌కళ్యాణ్ అన్న నినాదాలు ఆ ప్రాంతంలో మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో కాపు, బలిజ, సంక్షేమ సంఘం అద్యక్షుడు జనసేన సీనియర్ నేత తోట వెంకట శేషయ్య, సిరిపురం జనసేన నాయకులు మనోజ్, కిషోర్, తోట సాయి, మల్లి, రావినూతల చిన్న, చంటి, వాహిద్, విజయ్, జనసేననాయకులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

# విశ్వం హైస్కూల్ నందు సరస్వతీ పూజ



**కలువాయి మార్చి 19 ప్రభాతవార్త:** కలువాయిలోని విశ్వం పాఠశాల నందు ఆదివారం సరస్వతీ పూజను పాఠశాల నిర్వాహకులు ఉపాధ్యాయులువైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను రంగ వల్లులతో ముస్తాబు చేశారు. అదే విధంగా విద్యాప్రదాయిని సరస్వతీదేవి చిత్రపటాలను ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్దులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్దులు పదోతరగతి పరిక్షలలో మంచి ఉత్తీర్ణతను సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలియజేశారు.

## ప్రతిఒక్కరు వృద్ధులను అక్కున చేర్చుకుని ఆదరించాలి



**కావలి మార్చి19 ప్రభాతవార్త** సమాజంలో వృద్ధులను అక్కున చేర్చుకుని గౌరవంగా, ప్రేమగా చూస్తూ ఆదరించాలని కావలి డాక్టర్ రామస్వామి మల్టీసూపర్ స్పెషాలిటి వైద్యశాల ఛైర్మన్, ప్రముఖ ఆర్థో నిపుణులు డాక్టర్ మంచిగంటి రామస్వామి పిలుపునిచ్చారు. కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని డాక్టర్ డిఆర్ విశ్వోదయ సేవాసమితి కార్యాలయంలో ఆదివారం అరవై మంది నిరుపేద వృద్ధులకు 60వేల రూపాయలు విలువచేసే బియ్యం, వంటింటి సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని వృద్ధులకు సరుకులు అందచేసి మాట్లాడారు. డిఆర్ విశ్వోదయ సేవాసమితి వృద్ధులకు అండగా నిలబడి సేవచేయడం ఎంతైనా ప్రశంసనీయమన్నారు. ఈ సంస్థ పరిధిలో ఉన్న పేద వృద్ధులకు తన వైద్యశాలలో ఉచితంగా వైద్యసేవలు అందిస్తానని డాక్టర్ రామస్వామి తెలిపారు. విశ్వోదయ జవహర్ భారతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి వేలాదిమంది విద్యార్థుల జీవితాలలో విద్య వెలుగులు నింపిన విద్యాదాత, మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన పేరుమీద వారి కుమారులు వినయ్‌కుమార్‌రెడ్డి, విద్యాధర్‌రెడ్డిలు పేద వృద్ధులను ఆదుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. పుట్టిన ప్రతి వ్యక్తికి వృధ్ధాప్యం ఉంటుందన్న సత్యాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అందుచేత వృద్ధులను అనాధాశ్రమాలకు పంపకుండా పిల్లలు వారి ఆలనాపాలనా చూసుకుంటూ కడతేర్చాలని డాక్టర్ రామస్వామి తెలిపారు. వెంగళరావునగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్యశాల డాక్టర్ రమ్య, విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి సేవాసమితి ఛైర్‌పర్సన్ దొడ్ల లక్ష్మి, డైరక్టర్ కూనం తాతిరెడ్డి, రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, సభ్యులు నల్లూరు రామక్రిష్ణ, అమరావతి, టీచర్ సుమలత, సతీష్‌సింగ్, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డిని అభినందించిన అపస్మానేతలు



**బుచ్చి మార్చి 19 ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా విజయం సాధించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని కోవూరు నియోజకవర్గం అపస్మా నాయకులు కలిసి అభినందించా రు. చంద్రశేఖర్‌రెడ్డిని వారు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. అలాగే ఆయన కూడా అపస్మా నాయకులు సన్మానించారు. కోవూరు నియోజకవర్గం అపస్మా అధ్యక్షులు దయాకర్‌రెడ్డి నాయకులు నేలనూతల శ్రీదర్, రాధిక, రామసుబ్బారెడ్డి, రాము, మల్లేశ్వరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మాలకొండారెడ్డి తదితరులున్నారు.

## ఉత్తమ ఫలితాలే లక్ష్యం - ఎబిసిడబ్ల్యుఒ



**అనంతసాగరం, మార్చి19ప్రభాతవార్త:** 10వ తరగతి పబ్లిక్ పరిక్షల్లో ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ఏర్పరచుకొని ప్రణాళికాబద్ధంగా చదివి మంచి మార్కులు తీసుకు రావాలని బిసి జిల్లా సహాయ సంక్షేమ శాఖ అధికారి ఎం.శ్రీదేవి పేర్కొన్నారు. మండలంలోని రేవూరు బిసి బాలికల వసతిగృహాన్ని ఆదివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె విద్యార్థులకు అందజేస్తున్న అల్పాహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పబ్లిక్ పరిక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు , వసతిగృహానికి, తల్లిదండ్రులకు పేరుప్రతిష్టలు తేవాలన్నారు. వసతిగృహ విద్యా ర్థులకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈమె వెంట సంక్షేమాధికారి మల్లీశ్వరి ,వసతిగృహ సిబ్బంది ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**నెల్లూరు సిటీ, మార్చి19, ప్రభాతవార్త** సీఎం సహాయనిధి నుంచి 8.20లక్షల రూపాయల చెక్కులను నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముగ్గురికిఅందజేశారు. మినీ బైపాస్ రోడ్డులోని ఆదాల నివాసంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. నాడు-నేడు కింద స్కూళ్లను కార్పొరేట్ స్థాయికి మించి అభివృద్ధి చేశారన్నారు. వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా నిరుపేదలను ఆర్థికంగా ఆదుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో విజయడైరీ ఛైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్లు అవినాష్, నాగరాజు, వైసీపీ నేతలు నవీన్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ సునీల్, జీవ ప్రసాద్, ఆర్ఎస్ఆర్ వెంకటేష్, సుబ్బారెడ్డి, మధు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న సిబ్బందిని పరామర్శించిన జిల్లా ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, మార్చి19, ప్రభా తవార్త** జిల్లా పోలీస్ కార్యాల యం నందు బి-సెక్షన్ సూప రిం టెండెంట్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఉన్న షేక్. ఖతీజా బేగంను స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించిన జిల్లా ఎస్పీ విజ యరావు. ఆమె త్వరలో కోలుకొని ఆరోగ్యం గా విధులు నిర్వహిం చాలని, ఆరోగ్య పరరా ఎటువంటి సహాయాన్ని అందిస్తామని మనోధైర్యం కల్పించారు.

## బీజేపీ బ్రహ్మారధం -రమేష్

**వలేటివారిపాలెం మార్చి 19, ప్రభాతవార్త** రాష్ట్రఅభివృద్ధిలో వైసీపీ, టీడీపీలు ఘోరంగా విఫలమైనాయని కందుకూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు పెయ్యల వెంకటరమేష్ అన్నారు. అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల సరళే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలకు కేంద్ర నిధులతో అమలవుతున్న పథకాలకు ముఖ్యమంత్రి జగన్‌పేరు పెట్టుకొని పబ్బం గడుపుకుంటున్నారన్నారు. పట్టభద్రుల తీర్పు సుస్పష్టంగా ఇచ్చినట్లు తెలిపారు. 2019లో టీడీపీకి పట్టిన గతే రానున్న ఎన్నికల్లో వైసీపీకి పుడుతుందన్నారు. బీజేపీకి మాత్రం ప్రజలు బ్రహ్మారధం పట్టనున్నట్లు రమేష్ వ్యాఖ్యానించారు.

## అకాలవర్షంవల్ల నష్టపోయిన రైతులను అన్నివిదాల ఆదుకుంటాం



**బిట్రగుంట, మార్చి19, ప్రభాతవార్తః** బోగోలు మండలంలో గతరెండురోజులనుంచి అకాలవర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడుకున్న వర్షాలకు దెబ్బతిన్న వరిపంట రైతుల్ని అన్ని విదాలా ఆదుకుంటామని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి రైతులకు బరోసాయిచ్చారు. మండలంలోని బోగోలు చెరువు ఆయకట్టుకింద పలు ప్రాంతాలలో ఆకాల వర్షాలకు దెబ్బతిన్న దాన్యాన్ని వరిపైర్లను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగ మాట్లాడుతు నియోజకవర్గంలో బోగోలు, దగదర్తి, అల్లూరు, కావలి రూరల్ మండలాల్లో గతరెండు రోజులుగ కురిసి అకాలవర్షంవల్ల పలుచోట్ల పంటకోసినదాన్య తడిసి ముద్దైందని అదేవిదంగ మరోవారం పరిరోజుల్లో కోయవలసిన పంట నేలకు వరిగిపోవడం దురదృష్టకరమన్నారు. అకాలవర్షంవల్ల తడిసినదాన్యం దెబ్బతిన్న పంటను ఆదికారులచేత అంచనా వేయమని జిల్లాకలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర బాబును కోరడం జరిగిందన్నారు. నివేదికలు తయారుకాగానె జిల్లాకు చెందిన వ్యవసాయశాఖామంత్రి కాకాని గోవర్ధనరెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికితీసుకువెళ్ళి రైతులను అన్నివిధాల ఆదుకుంటామని హామీఇచ్చారు. దెబ్బతిన్న దాన్యం ప్రతిగింజను ఆర్.బి.కెల్దార కొనుగోలుచేయించి రైతులకు గిట్టుబాటు ధరను కల్పిస్తామన్నారు. అప్పటివరకు రైతులు వ్యవసాయశాఖ అదికారుల సూచలనమేరకు పాటించి దాన్యం మొలకెత్తకుండ కోతకువచ్చిన పంట దెబ్బతినకుండ తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు అధైర్యపడవద్దని అవసరమైతే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దగ్గరుకువెళ్ళి తాను స్వయంగ చూసిన పంటనష్టాన్ని ఆయనకు వివరిస్తామన్నారు. ఆయనవెంట మండల వై.సి.పి అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు, నాగులవరం సొసైటి అధ్యక్షుడుసుంకె మాల్యాద్రినాయుడు, ఎం.పి.టి.సి సభ్యులు ఎ.కె సుందర్‌రాజ్, పార్టీ నేతలు పగ్రి అంకుల య్య, మేకల శ్రీనివాసులు, గండూరి శ్రీనివాసులు, ఎస్.కె షమీవుల్ల, కోఆప్షన్ సభ్యులు నాయబ్‌రసూలు, బొంత సుధీర్, వ్యవసాయాదికారిణి విజయలక్ష్మి, బిట్రగుంట ఇన్‌చార్జ్ ఎస్.ఐ ఆదిలక్ష్మి, నియోజకవర్గ వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ ఉప్పాల మాచర్ల తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సిఎం కావాలని ప్రజలు కాంక్షిస్తున్నారు



**కోవూరు మార్చి 19 ప్రభాతవార్త** కోవూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కోవూరు టౌన్‌కి చెందిన దొమ్మరపాలెం, సాయిబాబా మందిర వీదులకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కోవూరు జడ్‌పిటిసి సభ్యులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిని కలిసి తమ ప్రాంత సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతు ఈనెల 13న జరిగిన పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో మూడు స్దానాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా, ఈ రాష్ట్ర ప్రజలు అందరు చంద్రబాబునాయుడి తిరిగి ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నిరుద్యోగులకు తెలుగుదేశం ప్రభుత్వం నిరుద్యోగభృతి ఇచ్చి ఎటువంటి ఉద్యోగం లేని వారిని అదుకుందని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత నిరుద్యోగ భృతిని రద్దు చేశారని చెప్పారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపిని ఓడించి తమ పగ తీర్చుకున్నారని అన్నారు. గతంలో ఈ ప్రాంతం నుండి పూల వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ కోసం ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం విశేషంగా కృషి చేశారని అన్నారు. వారిలేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఈప్రాంత సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో పూల రాంబాబు, పూల కృష్ణ, వినయ్, సజ్జా, అశోక్, మన్నెపల్లి వేణు, విజయ్, శంకర్, కిరణ్, తదితరులున్నారు.

## క్రీడలు ఆత్మస్థైర్యాన్ని, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయి




**కావలి మార్చి19 ప్రభాతవార్త** క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు, ఆత్మస్థైర్యాన్ని, పోటీతత్వాన్ని పెంపెందిస్తాయని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో విజేతలైన క్రీడాకారులకు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి బహుమతులు ఆందచేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ పోటీలు క్రీడాకారుల ప్రతిభ చాటచెప్పేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. రాష్ట్రప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను ప్రభుత్వం నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలకు డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల వేదిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గెలుపు ఓటములు ముఖ్యం కాదని క్రీడా పోటీలలో పాల్గొనడమే ప్రాముఖ్యత అన్నారు. క్రీడలలో మహిళల ప్రాధాన్యత ఇంకా పెరగాలన్నారు.

**పోటీల విజేతలు వీరే....** కావలి డిబియస్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా జరిగిన రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలలోని విజేతలకు ఆదివారం బహుమతులు అందచేశారు. పురుషుల విభాగంలో విన్నర్‌గా విశాఖపట్నం జట్టు, రన్నరప్‌గా ప్రకాశంజిల్లా జట్టులు నిలిచాయి. మహిళల విభాగంలో విన్నర్‌గా విశాఖపట్నం జట్టు, రన్నరప్‌గా ఈస్ట్‌గోదావరిజట్టులు నిలిచాయి. ఈ జట్లకు ట్రోఫీలు, మెడల్స్ అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నేషనల్ ప్లేయర్ పి.మురళి, రాష్ట్రఅసోసియేషన్ కార్యదర్శి ఆర్.వెంకట్రావు, కావలి ఏఎంసి ఛైర్మన్ సన్నెబోయిన ప్రసాద్ యాదవ్, కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, ఎంపిపి కొండమ్మ, గౌడ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ నాయుడు రామ్‌ప్రసాద్, శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, వైసిపి నేతలు పందిటి కామరాజు, ఈతముక్కల బాలమురళిరెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, మండలి వెంకటక్రిష్ణారావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, నాగన్నగారి శ్రీనివాసులు, షాహుల్ హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరుకి ధన్యవాదాలు శ్రీకాంత్‌కు శుభాకాంక్షలు

**వలేటివారిపాలెం మార్చి 19, ప్రభాతవార్త** శాసనమండలి తూర్పురాయలసీమ పట్టభద్రుల సభ్యుడిగా కంచర్ల శ్రీకాంత్ అఖండ విజయం సాధించిన దృష్ట్యా వలేటివారిపాలెంలో ఆదివారం తెదేపా ఆధ్వర్యంలోసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తెదేపామండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం మాట్లాడుతూ అధికార పార్టీ ప్రలోభాలను ఎదిరించి తెదేపా గెలుపుకు కృషిచేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. ఎమ్మెల్సీగా ఎంపికైన శ్రీకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

రానున్న శాసనసభ ఎన్నికల్లో తెదేపా విజయదుందిభి మోగించనున్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. తెదేపా అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రికావడం ఖాయమన్నారు. మండల తెలుగుయువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, అడ్వకేట్ పెగడా శ్రీనివాస్, నాయకులు వలేటి నరిసంహం, కామినేని అశోక్, నవులూరి రాజా, కాకుమాని ఆంజనేయులు, జడరవీంద్ర, మానికొండ కొండయ య్య, కూడలి బాస్కర్, శనివారం పు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## సజ్జలకి మతి భ్రమించింది



**నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం** పట్టభద్రులకు దగ్గర కావడంలో విఫలమైనా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ ఫలితాలు పెద్ద ప్రభావం చూపబోదని ప్రభుత్వ సలహాదారు అనడం చూస్తూంటే ఆయనకి మతి భ్రమించినట్లుందని భ్రమలో వైసీపీ నేతలు ఉన్నారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం పార్టీయేనని తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు కాకర్ల. తిరుమలనాయుడు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకర్ల విలేఖరుల సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ క్లీన్ స్వీప్ చేసిందని, ఓటమిని పక్కదారి మళ్ళించేందుకు లేనిపోని మాటలు మాట్లాడి జగన్‌కి ఓదార్పు మాటలు చెపుతూ, ఆయన దగ్గర మెప్పు పొందాలని చూస్తున్నాడని తిరుమలనాయుడు ఆరోపించారు. పట్టభద్రుల తీర్పును అవమానిస్తూ సజ్జల చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసహరించుకోవాలని పట్టభద్రులకు తక్షణమే క్షమాపణలు చెప్పుకోవాలని డిమాండ్ చేశాడు. హైస్కూల్ చదువులు సైతం పూర్తి కాని వారిని ఓటర్లుగా నమోదు చేయించి దొంగ ఓట్లను వేయించినా గెలవకపో యామన్న అసంతృప్తిలో సజ్జల ఉన్నట్లు స్పష్టం అవుతోందన్నారు. పట్టభద్రులు అంటే ఒక వర్గం అనే భ్రమలో ఉన్నారని, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరకక అన్ని రంగాల్లో పట్టభద్రులు ఉన్నారన్నారు. తమ భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యం అని ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించిన 108 నియోజకవర్గాలలోని పట్టభద్రులకు పాదాభివందనాలు తెలియచేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్‌గౌడ్, వేణుగోపాల్, ప్రవీణ్, రఫీ, అహ్మద్, సునీల్, రాజేష్, నవీన్, దేవాచౌదరిలు పాల్గొన్నారు.

## పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యం



**కావలి మార్చి 19 ప్రభాతవార్త** పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న లక్ష్యంతో అహర్నిశలు పాటు పడుతున్నాని కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. కావలి పట్టణంలోని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ వైద్యశాల ప్రజావైద్యులు డాక్టర్ యన్ ప్రభాకర్‌నాయుడు సారథ్యంలో నెల్లూరు ఎనెల్ వైద్యశాల సహకారంతో ఆదివారం మెగా ఉచితవైద్యశిబిరంను నిర్వహించారు. ఈ ఉచితవైద్యశిబిరంలో 550మంది రోగులకు పరీక్షలునిర్వహించి వైద్యులు వైద్య సలహాలు అందించారు. ఉచితంగా మందులు పంపిణి చేశారు. ప్రతి ఒక్కరికి భోజనవసతి కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ నాయుడు మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల నుంచి వివిధ కార్పొరేట్ వైద్యశాలల వైద్యులచే మెగా ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించి ఈ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను అందించామన్నారు. ఇప్పటికి 124 మెగా ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి ఉచితంగా మందులు అందచేసి కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందచేశానన్నారు. నేడు నెల్లూరు ఎనెల్ స్పెషాలిటి వైద్యశాల వైద్య నిపుణులతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో నెల్లూరు ఎనెల్ స్పెషాలిటి వైద్యశాల గుండెవ్యాధి నిపుణులు డాక్టర్ కె.నాగేంద్రప్రసాద్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ నితిష్ కుమార్, న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.హరితకుమారి, జనరల్ మెడిసిన్ డాక్టర్ పి.హరిక్రిష్ణ, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ డి.మహేంద్రనాథ్‌రెడ్డి, జనరల్ డాక్టర్ దావూద్‌షా వలి, కావలి డాక్టర్ గుండెమడుగుల దేవదానం వైద్యశాల గుండెవ్యాధి నిపుణులు డాక్టర్ సుధీర్ కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ సిహెచ్ మాలినిదేవి, దంతవైద్యులు వినయ్‌వినోద్‌బాబులు పాల్గొని వైద్యసేవలు అందించరని డాక్టర్ నాయుడు తెలిపారు. నెల్లూరు ఎనెల్ వైద్యశాల వైద్యుల బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాయుడును ఎనెల్ వైద్యశాల ఛైర్మన్ దశరథ నాగేంద్రప్రసాద్, సెంటర్‌హెడ్ రవికుమార్ తదితరులు దుశ్శాలువాతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ యన్. ప్రభాకర్‌నాయుడు వైద్యశాల పిఆర్‌ఓ అక్కిలిగుంట ఆనందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోటప్పకొండక్షేత్రంలో జొన్నవాడ దేవస్దానం ఛైర్మన్ బృందం



**బుచ్చి మార్చి 19 ప్రభాతవార్త** గుంటూరుజిల్లా నరసరావుపేట సమీపంలోని కోటప్పకొండ క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారిని ఆదివారం జొన్నవాడ దేవస్దానం ఛైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యం నాయుడు, ఆయన సతీమణి, అర్చకులు గంగాప్రసాద్, శశిశేకర్ సతీష్ , వేదపండితులు శ్రీదర్, పవన్‌కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కోటప్పకొండ దేవస్దాన కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు అందజేశారు.

## కష్టకాలంలో ఉన్నా మీ అండ కావాలి



**నెల్లూరు సిటీ, మార్చి19, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ 29వ డివిజన్ అభిమానులు, స్దానిక నేతలతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రూరల్ కార్యాలయఇన్‌చార్జి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తానుఅత్యంత కష్టకాలంలో ఉన్నానని ప్రజల ఆశీస్సులు కోసం వచ్చానని తెలిపారు. 9ఏళ్లుగా అధికారం ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల మధ్యలో ఉన్నానని గుర్తుచేశారు. అధికారపార్టీ శాసనసభ్యుడిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేశానని తెలిపారు. కష్టకాలంలో తనకు అండగా నిలిచే అభిమానుల రుణం తీర్చుకుంటానని భరోసా కల్పించారు.

## అజీజ్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం



**నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గం వెంగళరావు నగరానికి చెందిన రాకేష్ తన భార్యకు గుండె సమస్య రావడంతో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్‌ని కోరానని రాకేష్ చెప్పారు. ఆయన వెంటనే స్పందించి నగరంలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించి రూ.5లక్షల 50 వేల విలువైన వైద్యాన్ని నా భార్యకు శస్త్రచికిత్స చేయించి ఆమె ప్రాణాలను కాపాడాదని, ఆయనకి తాము జీవితాంతం రుణపడి ఉంటామని రూరల్ నియోజకవర్గంలోని 32వ డివిజనులో ఉన్న రాకేష్ నివాసంలో విలేఖరులకు సమావేశంలో రాకేష్ ఆయన భార్య సోనీతో కలిసి తెలిపారు. అధికారంలో ఉన్న ఏ ఒక్కరు కూడా వచ్చి తమకు అండగా నిలబడలేదన్నారు. నేడు తన భార్య క్షేమంగా ఉందంటే అది అబ్దుల్‌అజీజ్‌లే కారణమని కొనియాడారు.